Complykaro

# మనం పాక్షికమే!

కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం-2013.. అమల్లోకి వచ్చి ఇంచుమించు రెండేళ్లవుతోంది! అన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లోనూ వేధింపులపై ఫిర్యాదు చేసేందుకూ, చర్యలూ తీసుకునేందుకు ఓ ప్రత్యేక కమిటీ నియమించాలన్నది ఈ చట్టంలోని ప్రాథమిక అంశం. అంతేకాదు.. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపేందుకు ప్రతి జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ నేతృత్వంలో నోడల్ సంస్థలు ఏర్పాటుచేయాలని ఇది నిర్దేశిస్తుంది. కానీ ఈ చట్టంపై మనదేశంలోని 97 శాతం ప్రయివేటు సంస్థలకు కనీసావగాహన లేదని తేల్చింది ఓ తాజా అధ్యయనం. 'కంప్లై కరో' అనే సంస్థ దీన్ని నిర్వహించింది. 'ఈ చట్టం పెద్ద సంస్థలకే తప్ప చిన్న, మధ్యతరహా వాటికి వర్తించదు...,' 'ఓ సంస్థలో మహిళా ఉద్యోగులు ఉంటే మాత్రమే ఈ చట్టం వర్తిస్తుంది...', 'ఇది కేవలం ఉద్యోగినులకు మాత్రమే.



సంస్థలో ఉన్న ఇతరులకు (మహిళా వ్యాపార భాగస్వాములూ, డైరెక్టర్‌లకూ) వర్తించదు!' .. ఇలాంటి అపోహలెన్నో ప్రయివేటు సంస్థల యాజమాన్యాల్లో కనిపించాయట! ఇక, ఈ చట్టం కోసం మౌలిక కమిటీలు ఏర్పాటుచేసిన రాష్ట్రాల విషయానికొస్తే.. ఒక్క రాజస్థాన్ మాత్రమే అన్ని స్థాయుల్లోనూ ఈ కమిటీలను రూపొందించిందట. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హరియాణా, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, చత్తీస్‌గఢ్, గోవా వంటివి పాక్షికంగానే అమలుచేశాయి. మిగతా రాష్ట్రాలు అసలేమీ పట్టించుకోలేదు.

Complykaro